జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 26 | ఆగస్టు | 2025 • పేజీలు : 6



## సమీకృత రైతు బజార్ మార్కెట్ లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం స్థానిక గట్టయ్య సెంటర్ పరిధిలో గల సమీకృత కూరగాయల రైతు బజార్ మార్కెట్ లో కార్పొరేటర్ మంజుల నరేంద్ర ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కంటే మట్టితో తయారు చేసిన విగ్రహాలు పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు అనే సందేశంతో నగర ప్రజలకు

మిగతా 2 లో...



## రాజీవ్ స్వగృహ ఫ్లాట్ కొరకు
# రూ.2 లక్షలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 8 టవర్ లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను రిజిస్టర్ చేసుకునే ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయింపు
- లాటరీ పద్ధతిలో రిజిస్టర్ చేసుకున్న ఉద్యోగులకు ఫ్లాట్ ల కేటాయింపు
- రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30లోపు 2 లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు 9 ఎకరాల 22 గుంటలలో నిర్మించిన 8 టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను

మిగతా 2 లో...





## ప్రజావాణి దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ

మిగతా 2 లో...

## ఉరేసుకొని యువకుడు మృతి



**బోనకల్, ఆగస్టు 25, (ప్రజా జ్యోతి):** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తీ ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది.బంధువులు స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం బోనకల్ గ్రామానికి చెందిన చింతల నాగరాజు (25) కొన్ని రోజుల క్రితం డోర్నకల్ మండలం తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన మహిళను వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు.సోమవారం వివాహం చేసుకున్న మహిళ తన పుట్టింటికి వెళ్తా అనటంతో,వెళ్లవద్దని నాగరాజు భార్యతో

మిగతా 2 లో...



# వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి
- ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు
- నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం పై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మిగతా 2 లో...

## సమీకృత రైతు బజార్ మార్కెట్ లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...)

మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోమవారం దాదాపు 210 విగ్రహాలను పంపిణీ చేయడమే కాకుండా మంగళవారం కూడా పంపిణీ కార్యక్రమం ఉంటుందని స్థానిక కార్పొరేటర్ మంజుల నరేంద్ర తెలిపారు. కావున ప్రజలందరూ మట్టి గణపతికి ప్రధాన ప్రాముఖ్యత ఇచ్చి పూజలు చేసుకోవడం మంచిదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్వేత,స్థానిక నాయకులు,రైతు బజార్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి...)



దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజెర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ళ గ్రామం నుంచి బోడ్యా తండా గ్రామానికి వెళ్లే డొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, డొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు.ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం 24 గజాలు తీసుకొని 25 లక్షల నష్టపరిహారం చెల్లించారని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు.ఖమ్మం నగరానికి చెందిన యనమందల కృష్ణబాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమర వీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య,జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు మృతి

(మొదటి పేజీ తరువాయి...)

వివాదం కొనసాగింది. తీవ్ర మనస్తాపానికి గురైన నాగరాజు ఉరివేసుకొని మృతి చెందాడు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాజీవ్ స్వగృహ ఫ్లాట్ కొరకు రూ.2 లక్షలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ చేసి సమావేశం నిర్వహించామని, గజం భూమి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఉన్న 8 టవర్లు ఉద్యోగులకు లాటరీ పద్ధతిన అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సొంత ఇళ్ళు కావాలని ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కలను నెరవేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రివర్ వ్యూ తో టవర్స్ బాగా ఉన్నాయని, ఖమ్మం నగరంలో అభివృద్ధి త్వరగా జరిగే ప్రాంతంలో ఈ టవర్లు ఉన్నాయని తెలిపారు.ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటీ పెరుగుతుందని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు ఇకపై ఉండదని అన్నారు.టౌన్ షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు,జలజ టౌన్ షిప్ కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గలవారు ఫ్లాట్ పొందవచ్చని అన్నారు.రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జలజ టౌన్ షిప్ లో 9.22 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్లలో మొత్తం 576 ఫ్లాట్స్ నిర్మించడం జరిగిందని అన్నారు.చదరపు గజానికి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. భవన నిర్మాణ నాణ్యతలో ఎటువంటి లోపాలు లేవని అన్నారు.జలజ టౌన్ షిప్ లోని ప్లాట్లు ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆసక్తి గల ఉద్యోగులు ఫ్లాట్ కోసం రెండు లక్షల రూపాయలు చెల్లించి సెప్టెంబర్ 8వ జరిగే లాటరీలో పాల్గొన్నాలని అన్నారు. లాటరీ విధానం ద్వారా టౌన్ షిప్ అలాట్ మెంట్ జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ధర చదరపు గజానికి 1150గా నిర్ణయించిందని, మనం కొనుగోలు చేసి మరో 1100 రూపాయలు ఖర్చు చేసుకుంటే అన్ని సౌకర్యాలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొనుగోలు చేయడం వల్ల జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఉద్యోగులకు బ్యాంకర్లు రుణాలు అందించేందుకు కూడా సుముఖంగా ఉన్నారని అన్నారు. ఉద్యోగులు ప్రస్తుతం రెండు లక్షల రూపాయలు చెల్లించి బుక్ చేసుకుంటే తర్వాత మనకు బ్యాంకు రుణాలు దొరుకుతాయని అన్నారు.జలజ టౌన్ షిప్ లో ఇప్పటి వరకు 76 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని,మిగిలిన ఇండ్ల కోసం ఆసక్తి గలవారు రెండు లక్షల రూపాయలు చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ అసోసియేషన్, హౌజింగ్ బిల్డింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూములు ఇవ్వవద్దని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా, ఉద్యోగస్తుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఉన్న 576 ఫ్లాట్ లను 1150 రూపాయలకు అందించాలని నిర్ణయించామని అన్నారు.మరో 1350 రూపాయలు చదరపు గజానికి చెల్లిస్తే పెండింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు ఫ్లాట్ అందించడం జరుగుతుందని అన్నారు. 28 లక్షలతో ఒక ఫ్లాట్ మనకు వస్తుందని ఆసక్తి గల ఉద్యోగులు త్వరగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)




మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా,వైభవోపేతంగా జరగాలని అన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా,నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు,క్రేన్లు,విద్యుత్ సరఫరా,త్రాగునీరు,లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు.నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట్ వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు.గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు.విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు.ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు.ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ★ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు.నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు.వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు.మున్సిపల్ కార్పొరేషన్,ఉత్సవ సభ్యులు,పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు,మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు.మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు,విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు.అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్,మున్సిపల్ కమీషనర్లు,తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలుకల మందు తీసుకున్న యువకుడికి అరుదైన చికిత్స

- ప్రాణాలు కాబడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లోయశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు . మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు . అయితే కడుపు నొప్పి ,వాంతులు , బలహీనమైన కాలేయ పనితీరు ,కోగులోపతి ,సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు.అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ , గ్యాస్ట్రో ఎంటరాలజీ , సైకియాట్రీ,వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్ ను ఐసియులో చేర్చారు . అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ ,యాంటీబయాటిక్స్ ,హెపాటోప్రొటెక్టర్లు, ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్చేంజ్ (ప్లెక్స్) చేశారని పేర్కొన్నారు . ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి . అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు .పూర్తి చికిత్స తర్వాత ,అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు.2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు.అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన మరియు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ మరియు అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు.

## పలు కుటుంబాలకు మంత్రి తుమ్మల పరామర్శలు



**సత్తుపల్లి ఆగస్టు25(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. సిద్ధారం రోడ్డు లోగల ద్రోణవల్లి రఘు వారి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అదేవిధంగా విజేత హాస్పిటల్ రోడ్ లో సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు వారి చెల్లెలు పాలమూరు లలిత కుమారి దశదిన కర్మ కావడంతో,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. అదేవిధంగా వేంసూర్ మండల పరిధిలోని అడవి రామన్నపాలెంలో దొడ్డ గణపతి రెడ్డి మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, వినుకొండ కృష్ణ, అభిమానులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## 5 నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ ఇవ్వాలని తాసిల్దార్ కి వినతి



**సత్తుపల్లి ఆగస్టు25(ప్రజా జ్యోతి ):** రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా కమిషన్ ఇవ్వకపోవడంతో,అనేక ఇబ్బందులు పడుతూ సోమవారం సత్తుపల్లి మండల తాసిల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని,గత ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు బియ్యం పంపిణీ చేశామని, దానికి సంబంధించి ఇప్పటి వరకు కమిషన్ పంపించకపోవడంతో డీలర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబం జీవనానికి అప్పులు పాలవుతున్నారని, ప్రభుత్వం రేషన్ డీలర్ల ఖాతాలో కమిషన్ వెంటనే జమ చేసి,మా జీవితాల్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు ఉన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గౌసుద్దీన్

**కారేపల్లి, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన సింగరేణి గ్రామపంచాయతీ మాజీ కార్మికుడు వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి న టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ సోమవారం మరణించిన వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం 5000 రూపాయల నగదు వారి కుమారుడు ఆదిర్ల శ్రీనివాసు కి అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్ల వెంకటయ్య నాకు సుపరిచితుడు తను గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలు స్వీపర్గా పనిచేశాడని గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలిసిన వ్యక్తిని తను మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యాన్నిస్తూ మీకు ఎప్పటికి తోడుగా ఉంటానని అధైర్య పడుద్దని హామీయిచ్చారు . ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి వాంకులోత్ జగన్, మాజీ ఉపసర్పంచ్ మునుగొండ నాగేశ్వరావు, మాజీ వార్డు సభ్యుడు కలియుల్లా ఖాన్, బిక్షపతి, ఫిరోజ్, అబ్దుల్ వాహిద్,ముస్తాక్, సింగరేణి గ్రామ పంచాయతీ పంపు డ్రైవర్ దిండి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## మా కమిషన్ త్వరగా ఇప్పించండి

- సింగరేణి మండల రేషన్ డీలర్లు.



**కారేపల్లి, ఆగస్టు 25,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేషన్ డీలర్లు మా కమిషన్ త్వరగా ఇప్పించాలని సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణిలో ప్రజావాణి అధికారికి దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ధారావత్ బద్రు నాయక్ మాట్లాడుతూ గత ఏప్రిల్ నెల నుంచి ఆగస్టు నెల వరకు ఐదు నెలల కమిషన్ ఇంత వరకు ప్రభుత్వం మాకు మంజూరు చేయించలేదు, ఈ వృత్తిపై ఎందరో డీలర్లు ఆధారపడి జీవిస్తున్నారు. వారి జీవనోపాది అత్యంత దుర్భర పరిస్థితిలో ఉన్నది డీలర్లు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా కమిషన్ మాకు వెంటనే ఇప్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ మతిన్, ఉపాధ్యక్షులు ఈసం మంగతాయారు, డీలర్లు సూర్యకుమార్ , దల్ సింగ్, లాలు ,మంగీలాల్, మంగ్య బొందల జానయ్య , చంటి వీరభద్రం ,వై ఎంకన్న ,గోపమ్మ, ప్రసాద్, నాగేశ్వరరావు , చిట్టిబాబు, వీరభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంత వేలంపాట వాయిదా

- ఈవో ఎన్ శేషయ్య



**కారేపల్లి, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంత ఒక సంవత్సరం కాలపరిమితికి ఈవో ఎం శేషయ్య ఆధ్వర్యంలో సోమవారం వేలం పాట నిర్వహించారు. ఇట్టి వేలంపాటలో దేవాదాయ శాఖ నిర్ణయించిన రేటు ప్రకారం ఎవరు పాట పాడనందున ఈ వేలం పాటను వాయిదా వేయడం జరిగింది. ఈవో మాట్లాడుతూ దేవాదాయ శాఖ నియమ నిబంధనల ప్రకారం పాట దారులు తక్కువ రూపాయలకు పాడటం వలన ఈ వేలంపాటను రద్దుచేసి మరల పది రోజుల తర్వాత నిర్వహించబడుతుంది ఆ సమయంలో ఆశావాహులు ఆటపాడుకోగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈ వెంకటేశ్వర్లు ఎం పి ఓ ఎం రవీంద్రప్రసాద్ సెక్రెటరీ నెహ్రూ, జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ ఆలయ అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో మెడికల్ ఆఫీసర్స్ పోస్టులు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, ఖమ్మం, జాతీయ ఆరోగ్యమిషన్ విభాగంలో కాంట్రాక్టు పద్ధతిలో మెడికల్ ఆఫీసర్ (4) పోస్ట్ లు భర్తీకి మల్టిజోన్ -1 లో యం.బి.బి.ఎస్.పూర్తి చేసిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుతున్నవి.దరఖాస్తులు ఆన్లైన్ లో సబ్మిట్ చేసి మరియు ఆఫ్ లైన్ దరఖాస్తు పూర్తి వివరాలతో నింపి, అప్లికేషను ఫారంతో పాటుగా మీ జిరాక్స్ సర్టిఫికెట్స్ అన్నీ జతపరచి డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్, ఐ.డి.ఓ.సి.,వి.వెంకటాయపాలెం, ఖమ్మంలో సమర్పించగలరు .ఆన్లైన్,ఆఫ్లైన్ దరఖాస్తులు 26.08.2025, ఉదయం 10.30 గంటల నుండి 30.08.2025 సాయింత్రం 5.00 గం. వరకు తీసుకొనబడును.పూర్తి వివరములు,నోటిఫికేషన్ జిల్లా వెబ్సైటు https://khammam.telangana.gov.in/ లో వున్నాయి.అభ్యర్థులు వెబ్సైట్ సందర్శించచగలరు.

## 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

- అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి,అభినందనలు తెలియజేశారు.ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ 22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు,ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు.

# యస్.బి.ఐ.టి. లో ప్రాంగణ నియామకాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సాఫ్ట్వేర్ రంగాలే కాకుండా పవర్,ఆటోమేషన్ విభాగాలలో కూడా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని యస్.బి.ఐ.టి.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో చివరి సంవత్సర ఈ.సి.ఈ.మరియు ఈ.ఈ.ఈ.విభాగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ కోర్ బ్రాంచ్ విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగాలవైపు చూడకుండా తమ సొంత విభాగాల పై ఆసక్తి చూపించాలని కోరారు.మాతృవిభాగాలపై ఉన్న పట్టు ఇతర విభాగాలపై ఉండదని తెలిపారు.ఎంకోర్ టెక్నాలజీస్ సంస్థలో టెస్టింగ్ ఇంజనీర్ ఉద్యోగాలకు నియామకాలు చెపట్టామని, ఈ.సి.ఈ. విభాగం నుంచి 5గురు మరియు ఈ.ఈ.ఈ.విభాగం నుంచి 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం 4 నుంచి 5 లక్షల వార్షిక వేతనం అందుకుంటారని తెలిపారు. గ్రాడుయేట్ ఫ్రెషర్స్ కు ఇప్పుడు ఉన్న డిమాండ్ను అనుసరించి చివరి సంవత్సరం ప్రారంభంలోనే ప్లేస్మెంట్స్ ఆరంభించామని, మరిన్ని ఉద్యోగాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.ప్యానల్ ఇంజనీరింగ్,పవర్ సిస్టమ్ ఎనాలసిస్, పవర్ ఆటోమేషన్ ప్రాజెక్టులు కలిగిన ఎంకోర్ టెక్నాలజీస్ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్య సంస్థ సేవలను వినియోగించుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్ట్, ఇంటర్న్షిప్ మరియు ఇండస్ట్రియల్ టూర్లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంకోర్ టెక్నాలజీస్ సీనియర్ ఎంబెడెడ్ ఇంజనీర్ సత్యప్రసన్న కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తా..

- ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి.



**తల్లాడ, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న నీలాద్రిశ్వర స్వామి దేవాలయంలో ఆలయ డైరెక్టర్ గా తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల నాగిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో చేతుల మీదుగా ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం డైరెక్టర్ గా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. రెండోసారి ఆలయ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేయడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి దయవల్ల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవాలయ డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచిగా చదువుకొని పేరు తీసుకురావాలి

- తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు..



**తల్లాడ, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం గొల్లగూడెం పిఎస్ స్కూల్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు బలపాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిలు మంచిగా చదువుకొని పై చదువులకు వెళ్లాలని కోరారు. గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మేకల నారాయణ (86) కు నివాళులు అర్పించిన సీపీఎం పార్టీ నేతలు



**కల్లూరు ఆగస్టు 25 ప్రజా జ్యోతి:** కల్లూరు మండల పరిధి పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన సీపియం పార్టీ సీనియర్ నాయకులు మేకల నారాయణ గత కొంత కాలంగా అనారోగ్యం తో ఆదివారం రాత్రి మృతి చెందారు. సిపిఎం పార్టీ నేతలు కార్యకర్తలు కోరుకోండి గ్రామానికి పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు అనంతరం ఆయన పార్థివ దేహానికి ఎర్ర జెండాను కప్పి కడసారిగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ తాత భాస్కర్ రావు సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు తన్నీరు కృష్ణార్జునురావు రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దోమతోటి పుల్లయ్య రైతు సంఘం నాయకులు చింతలపూడి పురుషోత్తం వైరా మండల సిపిఎం నాయకులు జాన్ పాపయ్య వెంకటాపురం శాఖా కార్యదర్శి సోమ్మభత్తిని కృష్ణ గ్రామ నాయకులు హుస్సేన్ అబ్బన్న గూడా మంగయ్య మోహన్రావు నరసింహారావు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రివేణిలో పర్యావరణహిత గణేశుని ఎగ్జిబిషన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు గ్రీన్ గణేశా పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రూపాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాలను ఆకులు, పూలు,పండ్లు,ధాన్యాలు, రకరకాల పిండితో తయారుచేసి ప్రదర్శించారు.విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన గణేష్ విగ్రహాలు మట్టి, ఆవు పేడ, పచ్చి కొబ్బరి చిప్పలు, కలప, కాగితం గుజ్జు వంటి సహజ సిద్ధమైన, సులభంగా కరిగిపోయే పదార్థాలతో తయారు చేయబడతాయి. ఇవి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వలె పర్యావరణాన్ని కలుషితం చేయవు. ఈ విగ్రహాలను పూజించిన తర్వాత సులభంగా నీటిలో కరిగించవచ్చు, లేదా ఇంటి పెరట్లలో లేదా కుండీలలో నాటడం ద్వారా మొక్కలుగా మార్చవచ్చు అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంది. ప్రకృతిలో మమేకమవుతూ నేల–నీరు, చెట్టు,పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోంది. ఇదే మన భారతీయ సంస్కృతి గొప్పదనం.కాబట్టి వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోపాలపేటలో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలి

- ప్రజావాణిలో వినతి అందించిన నల్లమోతు మోహన్ రావు..




**తల్లాడ, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ పట్టణంలోని గోపాలపేట గ్రామంలో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని గ్రామం మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, తెదేపా నాయకులు కూచిపూడి వెంకటేశ్వరావు వినతిపత్రం అందించారు. సోమవారం తల్లాడలో ప్రజావాణిలో తహశీల్దారు సురేష్ కుమార్ కు వారు వినతిని అందించారు. అదేవిధంగా ఎస్సీలకు స్మశాన వాటిక రోడ్లు లేక అవస్థలు పడుతున్నారని, వాటిని కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పేరసాని వెంకటయ్య, ఇసనపల్లి రవి, కొత్తపల్లి మహేష్ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వహణకులతో సమీక్ష సమావేశం.

- సిఐ,బి. తిరుపతిరెడ్డి.



**కారేపల్లి, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గ్రామాలలో ఈ నెల 27వ తారీకు బుధవారం వినాయక చవితి సందర్భంగా ఆనాటి నుంచి నిర్వహించు వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కు భక్తులు నిర్వహించే మండపాల వద్ద నిర్వహించు కార్యక్రమాలకు పై ఆదివారం సింగరేణి సిఐ, బి. తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కారేపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మండపాల నిర్వాహకులకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండప నిర్వాహకులు ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకోవాలి కమిటీకి పూర్తి బాధ్యత ఒకరు వహించి మండపాల వద్ద ఎలాంటి అలజడు జరగకుండా చూసుకోవాలి, డి జేలు పెట్టవద్దు, భక్తి శ్రద్ధతో ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రులు నిర్వహించుకోవాలి నిమజ్జనం రోజు పోలీసు వారి పర్మిషన్ తీసుకొని పోలీసు వారు సూచించిన ప్రదేశంలోనే నిమజ్జనం చేయాలని ఆయన సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అశ్లీల కార్యక్రమాలు నిర్వహించరాదు, భక్తులకు ఎవరైనా ఇబ్బంది కలిగించిన, పోలీసు వారి సూచనలు పాటించకుండా ఎవరైనా వారి ఇష్టం వచ్చిన రీతిలో ప్రవర్తించిన సో వారిపై చట్టపరమైన చర్య తీసుకోవటం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి. గోపి, పోలీస్ సిబ్బంది, గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్

- క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లా యువజన క్రీడల శాఖ ఈ నెల 29 న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 25 వ తేది సోమవారం ఉదయం 6.00 గంటల నుండి సర్దార్ పటేల్ స్టేడియం నందు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో 135 ఓ. పి. లను చూడటం 115 మంది శాంపిల్ కలెక్షన్ చేయటం జరిగినది.ఇందులో సీనియర్ సిటిజన్స్, వాకర్స్ క్రీడాకారులు,అందరూ పాల్గొని విజయవంతం చేయటం జరిగినది. ఈ హెల్త్ క్యాంప్ ను డాక్టర్ ఆశ, కె.విజయ్, యాకుబ్ , మమత ఆధ్వర్యం లో నిర్వహించటం జరిగినది.

# ఇంటి స్థలం పట్టాలు ఇచ్చారు స్థలం చూపించలేదు

- ఇంటి స్థలం చూపించాలని సిపిఐ ఎం, బిఎంపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**తిరుమలాయపాలెం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పేదలకు ఇంటి స్థలం పట్టాలు ఇచ్చారు స్థలం చూపించలేదు ఇంటి స్థలం చూపించాలని కోరుతూ గ్రీవెన్స్ డే సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా ప్రదర్శన. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గతంలో ఉద్యమాల ఫలితంగా ఏడెకరాల ప్రభుత్వ స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగింది అందులో భాగంగా 130 మందికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ ఇంతవరకు పొజిషన్ చూపెట్టం పోవడం వల్ల పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దానికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించి ప్రదర్శన నిర్వహించడం జరిగింది అనంతరం యొక్క ధర్నాను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టాలిచ్చి పొజిషన్ చూపించలేదని కనీసం ఈ ప్రభుత్వ మైనా రెండు సంవత్సరాలుగా పేదల ఇంటి స్థలానికి పొజిషన్ చూపించాలని కోరుతూ భారీ ఎత్తున మూడు గంటల ధర్నా నిర్వహించడం జరిగింది. భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. శ్రీను మాట్లాడుతూ పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారు గాని కనీసం వారికి పొజిషన్ చూపెట్టకుండా నెంబర్ చూయించకుండా ఈ యొక్క ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తుందని ఈ యొక్క విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విన్నవించడం జరిగింది అందుకు స్పందించిన మంత్రి ఆ యొక్క పేదలకు పొజిషన్ జూయించాలని ఆర్డీవోని ఎమ్మార్వో ను ఆదేశించారు ఇప్పటికైనా పొజిషన్ చూపించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ యొక్క ధర్నాను విరమించాలని ఒక వారం రోజుల్లో మీకు పొజిషన్ చూపిస్తామని ఆర్డిఓ ఆందోళనకారులకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మార్వో చొరవ తీసుకొని ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని పేద ప్రజల కోసం పని చేయాలి తప్ప ఒక్కలిద్దరి కోసం కాదని ఈ యొక్క విషయాన్ని పట్టించుకోకపోతే పేద ప్రజలే ఆ యొక్క భూమిని ఆక్రమించుకుంటారని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరావు, శాఖ కార్యదర్శి నిరసన వెంకటేష్, కొమ్ము నాగేశ్వరరావు, ఎస్ కే యూసుఫ్, జోగుపర్తి హరీష్, కడారి వెంకటనారాయణ, ఎస్కే కాశమ్మ, పి ఉమా, ఎస్కే మైబు, కల్పన, ఉపేంద్ర, బిఎంపి పార్టీ జిల్లా అధ్యక్షుడు మట్టి దుర్గాప్రసాద్, తెలుగుదేశం నాయకుడు రామావత్ శ్రీనివాస్, రంజాన్, ఉమేష్ పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ సన్న హక సదస్సు

- ఈనెల,30న నేలకొండపల్లి మండల కేంద్రంలో వికలాంగుల చేత పెన్షన్ దారుల మహా గర్జన.



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం మండలం నేలకొండపల్లి ఈనెల 30న మండల కేంద్రంలో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల,మహా గర్జన,విజయవంతం,చెయ్యాలని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకునేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామంలో వృద్ధులు,వితంతుల. వికలాంగులకు ఒంటరి మహిళలతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్కసమావేశంలో,నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు,6000 రూపాయలు.చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయలు,పెన్షన్లను తక్షణమే పెంచి అ మలు చేయాలి కోరుతూ ఈనెల 30వ తారీఖున. నేలకొండపల్లి మండల కేం ద్రంలో శ్రీకర ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10: గంటలకు వికలాంగులు ఆస రా పింఛన్దారుల పెన్షన్ల పెంపుకుకొరకు మహా గర్జన పాలేరు నియోజకవర్గం సన్నాహక సదస్సు నిర్వహించడం,జరుగుతుది ఈయొక్క నియోజకవర్గ సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారు సెప్టెంబర్ 9న ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ని అమలు చేయకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్న తీరుపై హైదరాబాదులో,నిర్వహించబోయే మహా గర్జనను విజయవంతం చేసేందుకై నేలకొండపల్లి మండల కేంద్రంలో జరుగు నియోజకవర్గ సన్నాహక సదస్సును కోనాయిగూడెం పెన్షన్ ధరలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మాజీ జిల్లా అధ్యక్షులు, కట్టే కోల.వెంకటేశ్వర్లు గౌడ్ ఎంఎస్పి మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వడ్లమూడి శీను పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు పూర్తి వైఫల్యం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బాను ప్రసాద్.

**నేలకొండపల్లి ప్రజా జ్యోతి:** యూరియా సరఫరా పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం అయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.యూరియా తక్షణమే ప్రభుత్వలు రైతులకు అందించాలని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వినపత్రం ద్వారా తాసిల్దార్ కు అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు రైతుల పట్లా నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులకు కష్టాలు వచ్చి పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తిండి తిప్పలు లేకుండా తమ భార్య పిల్లలతో వచ్చే క్యూ లైన్ లో నిలబడి తే ఆధార్ కార్డుకు ఓ బస్తా యూరియా అందించడమేంటని మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు గ్రామ గ్రామాన యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియా శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్,రైతు సంఘం మం డల సభ్యులు బాగం నరసింహారావు,రాయల మాదవరావు,బాలిన కృష్ణం రాజు,వల్లాల కృష్ణ,చిర్ర ప్రసాద్ సిపిఐ మండల సభ్యులు కాశబోయిన అయోధ్య, పాలపటి ఆశోక్,కుంచం బిక్షం,భూక్యా వేంకటేశ్వర్లు, ఠాకూర్ సింగ్,జిడుగు వేంకటేశ్వర్లు,తేజవత్ రూప్లా,బాలాజీ,కాసాని వీరస్వామీ పాల్గొన్నారు.




## తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రంతో ముద్రించిన గోడ గడియారాల పంపిణీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఎర్రుపాలేం మండలం బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సుమారు 500 గోడ గడియారాలను ప్రతి ఇంటికి అందజేశారు.ఈ గడియారాలపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రం ముద్రించబడింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు. అలాగే భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర నియోజకవర్గం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తెలియజేశారు.గడియారం అందుకున్న ప్రజలు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా శేషు రెడ్డి,యరమల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వేమిరెడ్డి త్రివేణి,శీలం వెంకటరామి రెడ్డి,శీలం వెంకటేశ్వర రెడ్డి,జంగా రవీందర్ రెడ్డి, శీలం అశోక్ రెడ్డి, తోటపల్లి బాలరాజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన పాస్టర్ ఇశ్రాయేలు



**తల్లాడ, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి ):** తల్లాడ పట్టణంలో నిరుపేదలకు తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు పాస్టర్ కే. ఇశ్రాయేలు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మానవసేవే మాధవసేవగా భావించి తనకున్న దాంట్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల శ్రీనివాసరావు, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నారపోగు వెంకట్



తల్లాడ, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి ):తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ యువనేత నారపోగు వెంకట్ సోమవారం వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.తన స్నే హితులతో కలిసి తిరుమలలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలతో పాటు నుదుటున తిరుమలేశుడు ఆకారాన్ని దిద్దుకొని దర్శనమిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షా లు సకాలంలో కురిసి పంటలు పండాలని ఆకాంక్షించారు. ఈ మేరకు వారు స్వామివారిని దర్శించుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

## ఎరువులు కొరతతో రైతుల హరిగోస చర్యలు తీసుకోవాలని డిమాండ్

- జల్లేపల్లిలో ఎరువుల కోసం రైతుల ఆందోళన



**తిరుమలాయపాలెం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం, మండలంలోని జల్లేపల్లి గ్రామ రైతులు ఎరువుల కొరతతో హరిగోస పడుతున్నారు సోమవారం పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. సాగు సీజన్‌లో తప్పనిసరిగా కావలసిన మందు కట్టలు, యూరియా బస్తాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో హామీలు ఇచ్చినా ప్రస్తుతం వ్యవసాయానికి అవసరమైన ఎరువులు అందక సాగు పనులు ఆగిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జల్లేపల్లి సొసైటీ వద్ద చేరుకున్న రైతులు నినాదాలు చేస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సరిపడా ఎరువులు అందక పంటలు ఎండిపోతున్నాయని, విత్తనాలు వేసినా పెరుగుదల ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఎరువులు రాకపోతే రైతులు తీవ్ర నష్టాల పాలవుతారని హెచ్చరించారు. ఇప్పటికే మార్కెట్‌లో ఎరువుల కొరత పెరిగి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవడంలేదని వారు విమర్శించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకొని తక్షణమే ఎరువుల సరఫరా చేయాలని, ప్రతి రైతుకు సొసైటీలలో సరిపడా యూరియా, మందు కట్టలు అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని విధాలా ఆదుకోవాలని, వ్యవసాయం సజావుగా సాగేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## వీధి దీపాలు వెలిగేందుకు చర్యలు తీసుకోవాలి టీఎస్ యుటిఎఫ్

- పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలి టీఎస్ యుటిఎఫ్



**బోనకల్,ఆగస్టు 26,(ప్రజాజ్యోతి):** బోనకల్ సోషల్ వెల్ఫేర్ నుండి స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వరకు వీధి దీపాలు వెలిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో కి టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు వినతిపత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబులుతున్నందున గురుకుల మరియు కేజీబీవీ ఉన్నత పాఠశాలలో మరిన్ని ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని , పాఠశాలలకు ప్రథమ చికిత్స కిట్స్ అందజేయాలని స్థానిక ప్రభుత్వ వైద్యులకు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ,మండల అధ్యక్షులు చిన్న రంగారావు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు,మండల కార్యదర్శి పసుపులేటి నరసిం హారావు, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ పాల్గొన్నారు.

## ముష్టికుంట్ల గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి సిపిఎం నాయకులు వినతి పత్రం



**బోనకల్,ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** ముష్టికుంట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు,ఇటీవల కురిసిన వర్షాలకు బీసీ కాలనీలో రోడ్లన్నీ అధ్వానంగా తయారై ఏనాడో తీసిన సైడు కాలువలలో సిల్టు పేరుకుపోయి ఉన్నాయనీ, వీధి దీపాలు కొన్ని రోజుల నుంచి వెలగడం లేదనీ,ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన అందర్నీ గుర్తించి ఇవ్వాలని,అదే విధంగా గ్రామంలో మలేరియా,డెంగ్యూ ఫీవర్ వస్తున్నాయని బ్లీచింగ్ చల్లాలని,టవర్ బజార్లో నీళ్లు రాక ప్రజల ఇబ్బందులు పడుతున్నారాని తెలిపారు, తక్షణమే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి మెమొరాండం అందజేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బంధం రాజ్యం,పార్టీ మండల కమిటీ సభ్యులు కొరివి,కందికొండ శ్రీను, అప్పారావు,గ్రామ కమిటీ సభ్యులు వీరబాబు,నజీర్, ఎస్.కె హసన్,కోటేశ్వరరావు,భద్రాచలం, పిల్లుల నాగేశ్వరావు, మోదుగుల శ్రీను,బోయినపల్లి గురవయ్య,చింతాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అధికారులు లేని గ్రీవెన్స్

- కంటితుడుపు చర్యగా నిర్వహణ
- అధికారుల కోసం వేచి చూసిన ఫిర్యాదుదారులు
- కొన్ని శాఖల అధికారులు లేకుండానే ముగిస్తున్న కార్యక్రమం
- ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న ఫిర్యాదుదారులు

**బోనకల్,ఆగస్టు25,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కంటితుడుపు చర్యగా మారింది. దూర ప్రాంతాలు నుంచి వచ్చి. .ఎంతో ఆశగా అపరిష్కృత సమస్యలను మండల అధికారులకు విన్నవిస్తే పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్న అర్జీదారులకు నిరాశే ఎదురవుతున్నది.గత కొన్ని నెలలుగా మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ఈ విశిష్ట కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొనడం లేదనీ అర్జీదారులు వాపోతున్నారు,తాజాగా




సోమవారం తమ సమస్యలను విన్నవించేందుకు ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదారులకు నిరాశ ఎదురైంది, ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రజావాణి 10:30 సమయం దాటిన ఆయా శాఖల అధికారులు పాల్గొనకపోవడంతో ప్రజావాణి కార్యక్రమం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది,అదే సమయంలో పలు సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రజావాణి గురించి పెట్టడంతో అది చూసి అధికారులు హడావుడిగా 11గంటలకు అక్కడికి చేరుకున్నట్లు తెలిసింది,అన్ని శాఖల అధికారులు లేని ప్రజావాణిని తూతూ మంత్రంగా ముగిస్తున్నారని,గత ప్రజావాణిలో ఇచ్చిన సమస్యలు సైతం పరిష్కారం కావడంలేదనే విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

# గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు

- కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతి




**కల్లూరు ఆగస్టు 25 ప్రజా జ్యోతి:** కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సత్తుపల్లి కి తరలింపు విరమించుకోకపోతే ఆందోళన తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక కల్లూరు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కల్లూరు డివిజన్ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యా సంవత్సరం ప్రారంభమైన అప్పటి నుంచి ఆశ్రమ పాఠశాలలో తరచుగా ఇప్పటికి మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అవడం బాధాకరమన్నారు విద్యార్థుల పట్ల ఆశ్రమం పాఠశాల వార్డెన్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిడి పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు మరలా పునరావతం అవుతున్నాయన్నారు ఐటీడీఓ పిఓ ఐదు రోజుల క్రితం ఆశ్రమం పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాల మరమ్మత్తుల కోసం సుమారుగా పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న అని చెప్పి ఇప్పుడు రెండు రోజులు క్రితం ఖమ్మం జిల్లా గిరిజన డిప్యూటీ డైరెక్టర్ కల్లూరు ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లి కి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గల కారణాలను సమీక్షించకుండా కల్లూరు డివిజన్ కేంద్రంలోని గిరిజన ఆశ్రం పాఠశాలను సత్తుపల్లి కి తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు కల్లూరు లోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని ఆయన అన్నారు సత్తుపల్లికి తరలించాలని ఆలోచనలను విరమించుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఏఐఎస్ఎఫ్ కల్లూరు డివిజన్ సమితి నాయకులు వేము సందేశ్ క్రాంతి తనీష్ ఆశ్రమ పాఠశాల విద్యాధినిలు అవంతిక శశికళ నందిని రచిత రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ పరీక్షా ఫలితాలలో మిస్ట్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి ఆగస్టు25(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ద్వితీయ సంవత్సరం మిస్టు విద్యార్థుల ప్రతిభ 2024 – 25 విద్యా సంవత్సరంలో అత్యధిక ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ సోమవారం తెలిపారు.గత జూన్ నెలలో జెఎన్టియు హెచ్ నిర్వహించిన బిటెక్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల యొక్క బ్రాంచీల వివరములు వారీగా.ఏఐఅండ్ ఎం ఎల్ విభాగము నుండిశ్రీరాముల మహిమ జ్యోతి 8.95,దోబగుంట్ల దుర్గా భావన 8.65,రాజవరపు హిందూ కీర్తి 8.50, దూది గోవర్ధన చక్రవర్తి 8.50, ఎస్. జి పి .ఏ లు సాధించారు.సిఎస్సి విభాగం నుండి.నీలం రవి త్రేణి 8.65, సరికొండ లోహిత 8.65, కిష్ట రుక్మిణీ దేవి 8.50, ఓగిరాల శిరీష 8.50, తల్లపనేని నందిని 8.50, వేముల విజయ 8.50, కె మ శ్రీ వర్షిని 8.35,మేడా శివకృష్ణ 8.35, ఎస్ జి పి ఏ లు,ఈసీఈ విభాగం నుండి.షేక్ షబానా 8.80, బొల్లా సాయి ధృతి 8.65,మల్లెల్లి సాయి హర్షిత 8.50,ఎస్ జి పి ఏ లు,సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి. దేవల్ల జూ ప్రేమ్చంద్ 8.05, బచ్చలి నవీన్ 7.15 ఎస్ జి పి ఏ లు,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి.వాంకుడోత్ జస్వంత్ 8.50, జక్కంపూడి ఉమామహేశ్వర రావు 7.90, నాగళ్ళ అజయ్ కుమార్ 7.90, ఎస్ జి పి ఏ లు,మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం నుండి.కోటా ప్రవీణ్ 8.35, కాకాటి కళ్యాణ్ 8.20, ధర్మరాజుల భరత్ 7.90,ఎస్ జి పి ఏ లు సాధించారు.ఇంతటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు , చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ , ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.